# మామయ్యా!

శ్రీ పణతుల రామచంద్రయ్య

మామయ్యా!

రాద్దామా, వద్దా అనే విషయమైనా ఆలోచించుకోక - కేవలం ఒక అసంకల్పిత ధోరణిలోనే నీకీ ఉత్తరం రాస్తున్నాను. దీనికి నువ్వు ఫ్రేముకట్టిస్తావో, ఉక్రోషంతో చించివేస్తావో! ఫ్రేము వేయించేటంత మృదుత్వం నీలో లేదని తెలుసు. అందుకే అభ్యర్థిస్తున్నాను - చించివేసేటట్లయితే కొనకంటా చదివి మరీ చించివెయ్యమని.

ఈ జాబులో నేను కవితాగానం చేస్తున్నానని మరేం భ్రమపడకు. నీలా నాకు కవిత్వం రా య టం రా దు. అయితే అత్తయ్య వర్షించిన దివ్యప్రేమతో తడిసిన నా హృదయంనుంచి కొన్ని అశ్రుబిందువులను మాత్రం రాల్చగలుగుతున్నాను. నీ గృహచ్ఛిద్రాలలో జొరబడి నేను నీకు సలహాలివ్వటంలేదు. కాని అత్తయ్య కష్టాలను చూచి సహించలేని నా హృదయవేదనను నీముందు పెడుతున్నాను.

డాక్టరీ చదవటానికి విశాఖపట్నం వచ్చేందుకు గూడూరుస్టేషనులో రైలెక్కేటప్పుడు ముందుగా నా స్మృతి పథంలో మెదిలింది అత్తయ్యే. కానీ అంత కుంకుమ బొట్టు పెట్టుకుని, నిర్వేదంతో పల్చబడ్డ శరీరంతో, నిండుదనంలేని ఏదో బాధను వెనకేసుకున్న చిరునవ్వుతో ఒక్కక్షణం పాటు నా మనోఫలకంలో మెరిసి మాయమైంది అత్తయ్య.

రెండేళ్లనాడు ఒక సారి నీయింటికి వచ్చాను - జ్ఞాపకముందా? అత్తయ్య మా యింటికి వచ్చినప్పుడు, సెలవులకు ఇంటికివచ్చి ఊళ్లో వీధులన్నీ రోజూ సర్వే చేస్తున్న నన్ను "రావోయి అల్లుడా" అని చెవి మెలవేసి లాక్కువచ్చింది. అప్పుడు చూచాను నీయిల్లు. దేవసదనంగావుంది. నన్ను చూచి, నీవు అత్తయ్యను "పట్టి కట్టి తెచ్చుకున్నావుటే అల్లుణ్ణి?" అని ఎగతాళి పట్టించడం, ఆరునెలల రాధాయిని నా ఒడిలో పెట్టి నాషర్టు తడిచేయించటం - చూస్తే నీ యిల్లు ఆనంద నిలయంగా వున్నదానాడు. ఇరవై రోజులున్నా నాకు ఇంటి ధ్యాసపట్టలేదు. అప్పటికింకా నీ చెల్లెలు విధవై నీపంచకు రాలేదు .....

నిజానికి - బంధుత్వ విషయంలో - అత్తయ్య నీకన్నా నాకు రక్త బంధువు కాదు. నీపెళ్లికి ముందు నేనెవరో, అత్తయ్య ఎవరో కాని, అత్తయ్యనన్ను రక్తస్పర్శవున్న కొడుకులా ఆదరించింది. ఈ ఉత్తరంవల్ల నీతో నాకు విరోధం

రావచ్చు; కాని అత్తయ్య మొహంచూసి- అందుకైనా నేను జంకడంలేదు.

అత్తయ్య రాకపూర్వం నీకేమున్నది? నిర్మొగమాటంగా అడిగేస్తున్నందుకు నీవు కంటగించుకుంటావని తెలుసు. యదార్థవాదిని కాబట్టే నేనసలు నలుగురిచేతా నాలుగు తింటూంటాను. అత్తయ్యయాభై వేల రూపాయల ఆస్తితో నీ గడప తొక్కింది. ఆతర్వాతనే నీకీరెండు మేడలూ, సినిమా హాలూ ఏర్పడ్డాయి. కాని ఈనాడు లక్షరూపాయల సంపదకు యజమానురాలయినా అత్తయ్యకు నీయింట్లో ఆ స్థానం లేదు. ముసుగెట్టుకుని నీ పంచచేరినా నీ చెల్లెలు వెంకమ్మకు జబర్దస్తీ ఆవగింజంత తగ్గలేదు. కాంభోజ రాజు చరిత్ర పట్టుకుని ఆమె వీధి అరుగుమీద కాలక్షేపం చేస్తూంటే వంటింటి గోడల మధ్య అహర్నిశలూ తపసిస్తున్నది అత్తయ్య.

ఇంతా నిరుడు మీ వూరొచ్చినప్పుడు చూచాను లక్షమ్మత్తయ్యస్థితి. ఆడబిడ్డ అధికారం. నువ్వు మునుపటిలా ప్రసన్నుడిగా లేవు. సినిమాహాలు గేటు వద్ద వుండే కిరస్తానీ ఆమెతో నీకులాసాలు జరిగి పోతున్నాయి. నీప్రవర్తనే మారి పోయింది. రెండు రోజుల కొకసారైనా నీవు గడప త్రొక్కటంలేదు. అథవా వచ్చినా రుసరుసలాడి పోతున్నావు. ఇక రాధాయిసంగతి - ఏము[illegible] పేమైనా వెంకమ్మ కొడుక్కి సాగినతరువాతనే రాధాయికి!

మామయ్యా! మల్లెపందిరి క్రింద మంటల్ని ప్రోగుచేస్తున్న నీ మనస్సు నవవసంతమో స్మశానమో ఆలోచించుకో. అత్తయ్యను రాచిరంపాన పెడుతున్నావు. ఆ 'ఏసుదాసి'తోపాటు కులుకుతున్నావు. నువ్వు ఆఏసుదాసి సాంగత్యానికి పూర్తిగా స్వస్తి పలకనంతవరకూ నీసంసారపుతోటలో గాలివానే తప్ప పూలవర్షం కురవబోదు.

ఆరోజు నేను సంచీపట్టుకుని ఇంట్లో అడుగు పెట్టగానే-అత్తయ్య ఎంత పొంగి పోయింది! మనిషి శుష్కించివున్నది. మొగం పాలిపోయింది ... ఎంతగా ఆదరించింది నన్ను! కన్నకొడుకు ఇంటికొచ్చినట్లే తాపత్రయపడింది. అయినా ఆ యింట్లో మునుపు నేను వచ్చినప్పుడు తొణికిసలాడుతుండిన ఆనందం ఆనాడు నాకు కనిపించలేదు.

ఇదంతా ఏమిటని అత్తయ్యనడిగాను. "ఏమీలే" దన్నది అత్తయ్య. "మామయ్య ఇంటికి రాడేం?" అని అడిగితే "పనుల్లో తీరిక చిక్కివుండదు" అంది. అబ్బ! ఎంత క్షమాగుణం అత్తయ్యది!

మర్నాడు పాలేరురాముడు అంతా చెప్పాడునాకు. అత్తయ్య అంతా దాచి

# పాముకాటుకు ప్రథమ చికిత్స

శ్రీ పి. ఎ. పెట్రిష్చెవా

విషసర్పం కరచినప్పుడు మొట్టమొదట, విషం, రక్త ప్రవాహంగుండా శరీరమంతా వ్యాపించకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఒకవేళ దగ్గర ఎవరూ లేక పోతే సర్పదష్టుడే జాగ్రత్తపడాలి. కంగారుపడ కుండా ఆతడు పాముకరచిన చేతికిగాని, కాలుకుగాని, పాముకుట్టిన చోటికి వీూదను గట్టిగా కట్టుకట్టాలి. తరువాత వెంటనే వైద్యసహాయం పొందాలి.

గట్టిగా కట్టిన కట్టును శరీరావయంమీద ఎక్కువ సేపు వుంచలేము. తాత్కాలికంగా దాన్ని తీసి వేయడంగాని, అరగంటలో దాన్ని వదులుచేయడం గాని చెయ్యాలి.

పాము కరచినచోట నెత్తురు కారుతూవుంటే, అందులోంచి విషం బయటికి వచ్చేస్తుంది కాబట్టి దానిని ఆపకూడదు సరిగదా, యింకా ఎక్కువగా నెత్తురు కారేటట్టు చెయ్యాలి. ఇందుకోసం అవయవాన్ని దిగువకు వ్రేలవేసివుంచాలి. గాయంనుండి నెత్తురు పిండాలి; యిది చేతులతో కాకుండా యితర సాధనాలతో చెయ్యాలి. గాయంనుండి నెత్తురు తీసివెయ్యడానికి గాయాన్ని వేడినీళ్ళతో కడగాలి; నీళ్లు కలిపినసారా (నూటికి 50 పాళ్లు ఆల్‌కహోల్) తో గాని, పొటాసియం పెర్మాంగనెట్ కలిపిన నీళ్లతో గాని (బాగా ఎర్రరంగు వచ్చేవరకు) కడగడం మంచిది. సోడాకలిపిన నీళ్ళుగాని (ఒక గ్లాసు నీళ్ళలో ఒక చెంచా సోడా) ద్రాక్ష సారాయిగాని గాయంమీద వెయ్యాలి. శరీరంనుండి విషాన్ని సాధ్యమయినంత త్వరగా తొలగించడానికి మంచి నీళ్ళు, టీ లేక కాఫీ తాగాలి. ఆస్పత్రిలో, ప్రాణి శరీరంనుండి తయారైన మందును 500-1000 ఘన సెంటీమీటర్లు, మలినరక్తనాళాల్లోకిగాని, కండరంలోకిగాని ఇంజెక్షన్ద్వారా ఎక్కిస్తారు. డాక్టరు సలహామీద, గుండె, నాడీమండలంపని కుంటుపడ కుండా మందులిస్తారు రోగికి. వానికి స్నానంచేయిస్తారు. చేతులమీద కాళ్లమీద వేడినీటి సంచులుంచుతారు; విశ్రాంతి తీసుకోమంటారు. నాగుపాముకరిస్తే కృత్రిమంగా శ్వాసకూడా కల్పిస్తారు. పాముకరిస్తే, విషానికి విరుగుడుగా సీరమ్స్ ఇంజెక్షన్ యిస్తారు. తేలు విషంకూడా కొంతవరకు పాము విషాన్ని పోలివుంటుంది. కాబట్టి తేలుకుట్టినప్పుడు కూడా పైన తెల్పిన ప్రథమ చికిత్సచేసి, తరువాత వెంటనే డాక్టరును పిలవాలి.

కారాకుట్ స్పయిడర్ అనే విషపురుగు కుట్టినప్పుడు పొటాసియం పెర్మాంగనెట్ కలిపిన నీళ్ళతోగాని (1 : 1000 నిష్పత్తిలో కలపాలి), కాల్సియం హైపోక్లోరైట్ కలిపిన నీళ్ళతోగాని (1 : 60 నిష్పత్తిలో) గాయాన్ని కడగాలి. పట్టీలు ప్రతి రెండు మూడు గంటలకూ మార్చాలి.

'టాస్'

తల్లి.-బెల్లం ఎక్కువగా తినకమ్మా! - కడుపులో పాములు పుడతవి.

కుమార్తె:-మంచిదేకదమ్మా! - కడుపులో పాములుంటే పాలు పుట్టలో పోయడానికి బదులు నా పొట్టలోనే పోయవచ్చు.